# రోహిత్‌తో ఇంతవరకూ మాట్లాడే అవకాశమే రాలేదు..
## ముంబై కొత్త కెప్టెన్ వ్యాఖ్యలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు సారథిగా వ్యవహరించనున్న హార్ధిక్ పాండ్యా.. ఆ జట్టుకు కెప్టెన్‌గా నియమితుడై రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకూ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మతో మాట్లాడలేదట. ఈ విషయాన్ని స్వయంగా హార్ధికే వెల్లడించాడు. రోహిత్ గత కొంతకాలంగా టెస్టు సిరీస్ (ఇంగ్లండ్‌తో) కోసం నిత్యం ప్రయాణం చేస్తూనే ఉన్నాడని, అందుకే అతడితో మాట్లాడే వీలు దొరకలేదని అన్నాడు. ఐపీఎల్ ప్రారంభానికి నాలుగు రోజుల ముందు ముంబై ఇండియన్స్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో హార్ధిక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ముంబై హెడ్‌కోచ్ మార్క్ బౌచర్‌తో కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పాండ్యా మాట్లాడుతూ.. 'అతడు (రోహిత్) చాలారోజులుగా బిజీ షెడ్యూల్ కారణంగా ట్రావెల్ చేస్తూనే ఉన్నాడు. ఇటీవల కాలంలో మేమిద్దరం ఎదురెదురుగా ఉండి మాట్లాడుకునే అవకాశం కూడా రాలేదు. త్వరలోనే అతడు ముంబై క్యాంప్‌లో జాయిన్ అవుతాడు. అప్పుడు రోహిత్‌తో మాట్లాడతా..' అని అన్నాడు. అతడి మద్దతు ఉంటుంది..

తాను కెప్టెన్ అయినప్పటికీ రోహిత్ తనకు ఎప్పుడూ అండగా ఉంటాడని, రాబోయే టీ20 వరల్డ్ కప్‌లో అతడి సారథ్యంలోనే తాను భారత జట్టుకు ఆడాల్సి ఉందని పాండ్యా చెప్పాడు. 'కెప్టెన్సీ మార్పుతో భిన్నంగా ఏమీ ఉండదు. రోహిత్ నాకు సాయం చేసేందుకు నిత్యం నాకు మద్దతుగా ఉంటాడు. నాకు అవసరమైనప్పుడల్లా నా భుజం తడతాడు. నేను నా కెరీర్‌ను అతడి హయాంలోనే అరంగేట్రం చేయడమే గాక రాబోయే టీ20 వరల్డ్ కప్‌లో కూడా అతడి సారథ్యంలోనే ఆడాల్సి ఉంటుంది..' అని చెప్పాడు. అభిమానుల ఎమోషన్స్‌ను గౌరవిస్తా..ముంబై జట్టు కెప్టెన్సీ మార్పుపై రోహిత్ ఫ్యాన్స్‌తో పాటు ఆ ఫ్రాంచైజీ అభిమానులు కూడా తీవ్ర



అసహనం వ్యక్తం చేశారు. కొంతమంది అభిమానులు ముంబై ఇండియన్స్ జెండా తగలబెట్టడం, ఆ ఫ్రాంచైజీని అన్‌ఫాలో చేయడం వంటివి అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. దీనిపై హార్దిక్ మాట్లాడుతూ 'కెప్టెన్‌ను మార్చిన తర్వాత కొంతమంది అభిమానులు అసహనంతో ఉన్నారన్న విషయం నా దృష్టికీ వచ్చింది. నేను వాళ్ల ఎమోషన్స్‌ను గౌరవిస్తాను. కానీ నేను నియంత్రించగలిగేది మాత్రమే నియంత్రిస్తా. నా చేతుల్లో లేనిదానిని నేను ఏమీ చేయలేను.

# చెన్నైకి మరో షాక్..
## ఆర్సీబీతో మ్యాచ్‌కు స్టార్ పేసర్ దూరం..!

ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభానికి ముందే డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే ఓపెనర్ డెవాన్ కాన్వే, యంగ్ పేసర్ మథీశ పథిరన గాయం కారణంగా తొలి విడత మ్యాచ్‌లకు దూరమయ్యారు. తాజాగా వీళ్ల జాబితాలో స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ చేరాడు. తొడ కండరాల గాయంతో బాధ పడుతున్న అతడు మరో నాలుగు రోజుల్లో కోలుకుంటాడా? లేదా? అనేది అనుమానంగా ఉంది. 17వ సీజన్‌లో చెన్నై మార్చి 22న రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ మ్యాచ్ వరకూ ముస్తాఫిజుర్ సీఎస్కే క్యాంప్‌లో చేరతాడా? లేదా? అని ఫ్రాంచైజీ, అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అసలేం జరిగిందంటే..? శ్రీలంకతో స్వదేశంలో జరుగుతున్న మూడో వన్డేలో ముస్తాఫిజుర్ అనూహ్యంగా మైదానం వీడాడు. అప్పటికే రెండు వికెట్లు తీసిన అతడికి 48 వ ఓవర్ మొదటి బంతి వేస్తుండగా కాలి కండరాలు పట్టేశాయి. దాంతో, నొప్పి భరించలేక కింద పడిపోయాడు. బాధతో విలవిలలాడుతున్న ముస్తాఫిజుర్‌ను సిబ్బంది స్ట్రెచర్ మీద తీసుకెళ్లారు. అతడు ఎన్ని రోజుల్లో కోలుకుంటాడు? అనేది బంగ్లా క్రికెట్ బోర్డు ఇంకా వెల్లడించలేదు. ముస్తాఫిజుర్, మథీశ పథిరనఇంతకుముందు ముస్తాఫిజుర్ తలకు బంతి తగలడంతో రక్తమోడుతూ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఆ గాయం నుంచి కోలుకున్న పేసర్ తాజాగా కండరాలు పట్టేయడంతో మరికొన్ని రోజులు ఆటకు దూరమయ్యే చాన్స్ ఉంది. పథిరన సైతం గాయం కారణంగా ఐపీఎల్ 17వ సీజన్‌లో కొన్ని మ్యాచ్‌లు ఆడడపోవచ్చు. ఇద్దరు పేసర్ల గైర్హాజరీలో యువ బౌలర్లు తుషార్



దేశ్‌పాండ్, ఆకాశ్ దీప్‌లపైనే భారం పడనుంది. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా పేరొందిన ముస్తాఫిజుర్‌ను 17వ సీజన్ మినీ వేలంలో సీఎస్కే రూ.2 కోట్లకు కొన్నది.

# భారత్ ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ వేదికలు ఖరారు..!
## డే అండ్ నైట్ టెస్టు అక్కడే..

ఈ ఏడాది నవంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్న భారత జట్టు కంగారూలతో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ జరగాల్సి ఉంది. ఈ మేరకు క్రికెట్ ఆస్ట్రేలియా.. ఐదు టెస్టులకు వేదికలు ఖరారు చేసినట్టు సమాచారం. 'ది ఏజ్'లో వచ్చిన కథనం మేరకు ప్రఖ్యాత పెర్త్ క్రికెట్ స్టేడియం తొలి టెస్టుకు ఆతిథ్యమివ్వనుండగా డే అంట్ నైట్ టెస్టు అడిలైడ్‌లో జరుగనుంది. నవంబర్‌లో ఆస్ట్రేలియాకు వెళ్లే భారత్.. అక్కడ సుమారు రెండున్నర నెలల పాటు ఉండనుంది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా పెర్త్‌లో తొలి టెస్టు జరగాల్సి ఉండగా అడిలైడ్‌లో రెండో టెస్టు (డే అండ్ నైట్)కు ఆతిథ్యమివ్వనుంది. మూడో టెస్టు బ్రిస్బేన్‌లో నిర్వహించాల్సి ఉండగా..

ఆస్ట్రేలియాకు అత్యంత ఇష్టమైన బాక్సింగ్ డే టెస్టు (నాలుగో టెస్టు) మెల్‌బోర్న్‌లో జరుగనుంది. చివరిదైన ఐదో టెస్టుకు సిడ్నీ గ్రౌండ్ ఆతిథ్యమివ్వనుంది. ఈ సిరీస్‌కు సంబంధించిన షెడ్యూల్ ఇంకా పూర్తిస్థాయిలో వెలువడాల్సి ఉంది. ఈ నెలచివర్లో గానీ లేదా వచ్చే నెలలో గానీ క్రికెట్ ఆస్ట్రేలియా ఈ షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశమున్నట్టు 'ది ఏజ్' కథనం పేర్కొంది. డిసెంబర్ %--% జనవరిలో ఆస్ట్రేలియాలో బిగ్‌బాష్ లీగ్ కూడా ఉన్నందున ఆ షెడ్యూల్‌తో టెస్టు సిరీస్ క్లాస్ కాకుండా ఉండేందుకు ఆస్ట్రేలియా జాగ్రత్తలు తీసుకుంటోంది. గత రెండు పర్యటనలలో భారత జట్టు విజేతగా నిలిచిన నేపథ్యంలో ఈసారి మాత్రం భారత్‌కు ట్రోఫీ



వదులుకోకూడదనే పట్టుదలతో కంగారూలు ఉన్నారు.

# 'ఎమర్జింగ్ ప్లేయర్' శ్రేయాంక..
## ఆర్సీబీ ఫ్యాన్ నుంచి చాంపియన్‌గా

మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చరిత్ర సృష్టించింది. స్మృతి మంధాన సారథ్యంలోని మహిళల జట్టు ఫ్రాంచైజీ 16 ఏండ్ల ట్రోఫీ నిరీక్షణకు తెర దించింది. ఈ మెగా టోర్నీలో ఆర్సీబీ ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్ రఫ్ఫాడించింది. ఫైనల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై నాలుగు వికెట్లతో రాణించి ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషిం చింది. దాంతో, 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్' అవార్డు ఎగరేసుకుపోయింది. అంతేకాదు తన సూపర్ స్పెల్‌తో ఢిల్లీ నడ్డి విరిచిన ఈ యంగ్ స్పిన్నర్ 'పర్పుల్ క్యాప్' విజేతగా నిలిచింది. దాంతో, శ్రేయాంక పేరు ఆన్‌లైన్‌లో మార్మోగిపోతోంది. ఐపీ ఎల్ మొదలైనప్పటి నుంచీ ఆర్సీబీ అంటే అంతులేని అభిమానం పెంచుకున్న ఈ కర్నాటక అమ్మాయి చాంపియన్‌గా తన కలను నిజం చేసుకుంది. 'ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్' అవార్డు అందుకుంటూ..ఐపీఎల్ ఆరంభ సీజన్ నుంచి శ్రేయాంకకు ఆర్సీబీ అంటే చెప్పలేనంత ఇష్టం. టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ ఆరాధించే ఆమె గొప్ప క్రికెటర్ అవ్వా లనుకుంది. అండర్-19లో కర్నాటక తరఫున ఇరగదీసిన ఆమె సెలెక్టర్ల దృష్టిలో పడింది. 2023లో టీమిండియా జెర్సీ వేసు కున్న శ్రేయాంక ఏడాదిలోనే ఆల్‌రౌండర్‌గా జట్టుపై తన ముద్ర వేసింది. ఏసీసీ మహిల టీ20 ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌లో 9 వికెట్లతో సత్తా చాటింది. డబ్ల్యూపీఎల్ రా కతో..ఐపీఎల్ సీజ న్ మొదలైన ప్రతిసారి ఆర్సీబీ గెలవాలని గట్టి గా కోరుకునేది.

# వన్డేల్లో తొలి సెంచరీ బాదిన జనిత్..
## బంగ్లా టార్గెట్ ఎంతంటే..?



సిరీస్ డిసైడర్ అయిన మూడో వన్డేలో శ్రీలంక తడబడింది. బంగ్లాదేశ్ పేసర్ల ధాటికి 235 పరుగులకే ఆలౌటయ్యింది. టాపార్డర్ విఫల మైనా మిడిలార్డర్ ఆదుకోవడంతో లంక పోరా డగలిగే స్కోర్ చేయగలిగింది. జనిత్ లియ నాగే(101 నాటౌట్ : 102 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీతో చెలరేగడంతో బంగ్లాదేశ్ ముందు మోస్తరు లక్ష్యాన్ని నిర్దేశించింది. చరిత అసలంక 37 పరుగులతో రెండో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న లంకకు 15 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. 74 పరుగులకే పథుమ్ నిసంక(1), అవిష్క ఫెర్నాండో(4), కుశాల్ మెండిస్(29), సమరవిక్రమ(14)లు పెవిలియన్ చేరారు. ఆ దశలో క్రీజులోకి వచ్చిన జనిత్ మాస్టర్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడాడు. టెయిలెండర్లతో కలిసి విలువైన భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టుకు పోరాడగలిగే స్కోర్ అదించాడు. లంక ఇన్నింగ్స్‌కు వెన్నెముకలా నిలిచిన జనితా.. ఆఖరి ఓవర్‌లో బౌండరీ కొట్టి తొలి సెంచరీ సాధించాడు. బంగ్లా బౌలర్లలో తస్కిన్ అహ్మద్ మూడు, ముస్తాఫిజుర్, మెహిదీ హసన్ మిరాజ్‌లు రెండేసి వికెట్లు పడగొట్టారు.

# గుజరాత్ క్యాంప్‌లో కొత్త కెప్టెన్..
## కేన్ మామా వచ్చేశాడుగా

ఐపీఎల్ 17వ సీజన్‌కు మరో నాలుగు రోజుల్లో తెరలేవనుంది. ఈ మెగా టోర్నీలో అభిమా నులను అలరించేందుకు స్టార్ క్రికెటర్లు సిద్ధమ వుతున్నారు. టోర్నీకి సమయం దగ్గరపడడంతో ఆటగాళ్లు జట్టుతో కలుస్తున్నారు. తాజాగా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్ క్యాంప్‌లో చేరాడు. పూర్తిగా స్టయిలిష్ లుక్‌లో గిల్ ఎంట్రీ ఇచ్చాడు. దాంతో గుజరాత్ మేనే



జ్‌మెంట్ 'సొంత జట్టులోకి స్వాగతం.. కెప్టెన్ గిల్' అనే క్యాప్షన్‌తో గిల్ ఫొటోలను ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. అంతేకాదు 16వ సీజన్ ఆరంభ పోరులో గాయపడి టోర్నీ మొత్తానికి దూరమైన కేన్ విలియమ్సన్ సైతం జట్టుతో కలిశాడు. ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్ల ఎంట్రీ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కెప్టెన్‌గా తొలి సీజన్‌గుజరాత్ టైటాన్స్ 2022లో ఐపీఎల్‌లో అరంగేట్రం చేసింది. తొలి సీజన్‌లోనూ హార్దిక్ పాండ్యా సారథ్యంలో గుజరాత్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది. 16వ సీజన్‌లోనూ గుజరాత్ అద్భుతమైన ఆటతో ఫైనల్‌కు చేరింది. అయితే.. ధోనీ కెప్టెన్‌గా ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓడి.. రన్నరప్‌తో సరిపెట్టుకుంది. శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యా17వ సీజన్‌కు సన్నద్ధమవుతున్న సమయంలోనే పాండ్యా ముంబై ఇండియన్స్‌కు మారాడు. దాంతో,

శుభ్‌మన్ గిల్‌ను కొత్త సారథిగా గుజరాత్ యాజమాన్యం ప్రకటించింది. ఆటగాడిగా ఎన్నో రికార్డులు బద్ధలు కొట్టిన గిల్.. కెప్టెన్‌గా తొలి సీజన్ ఆడబోతున్నాడు. భారీ అంచనాల నడుమ సారథ్య పగ్గాలు చేపట్టిన గిల్ ఏమేరకు రాణిస్తాడు? అనేది మరికొన్ని రోజుల్లో తెలియనుంది. 17వ సీజన్ తొలి మ్యాచ్‌లో గుజరాత్ మార్చి 24న ముంబైతో తలపడనుంది.

# యవ్వనంగా కనిపించేందుకు ఆ ఇంజెక్షన్లు?..
## అదేం లేదన్న ఆసీస్ దిగ్గజం



ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ తన గురించి ప్రచారమవుతున్న అసత్య కథనాలను కొట్టిపారేశాడు. యవ్వనంగా కనిపించేందుకు తాను ఎలాంటి ఇంజెక్షన్లు తీసుకోలేదని స్పష్టం చేశాడు. 'యంగ్ లుక్ కోసం నేను బొటాక్స్, ఫిల్లర్స్ వంటివి వాడలేదు. ఇది నూటికి నూరు శాతం నిజం' అని క్లార్క్ అన్నాడు. అసలేం జరిగిందంటే.. క్లార్క్ ఈ మధ్య దిగిన ఫొటోల్లో యంగ్‌గా కనిపించాడు. 'ది మన్సే' అనే నాన్ సర్జికల్ కాస్మొటిక్ కంపెనీ స్థాపకురాలు డాక్టర్ నవోమి మెక్‌కల్లమ్‌ఆ ఫొటోలపై స్పందిస్తూ.. క్లార్క్ కండ్లు కొత్తగా అనిపిస్తున్నాయి అని కామెంట్ చేసింది.

దాంతో, క్లార్క్ యంగ్‌గా కనిపించేందుకు బొటాక్స్, ఫిల్లర్స్ వంటివి తీసుకొని ఉంటాడనే వార్తలు వైరల్ అయ్యాయి. అంతేకాదు ఈ ఇంజెక్షన్ల కోసం అతడు మూడు నెలలకు రూ. 1 లక్ష ఖర్చు చేసి ఉంటాడని అభిమానులు జోరుగా చర్చించుకున్నారు. వరల్డ్ కప్ ట్రోఫీతో క్లార్క్‌దాంతో, ఆసీస్ దిగ్గజం తనపై వస్తున్న తప్పుడు కథనాలకు ముగింపు పలకాలని నిర్ణయించుకున్నాడు. అవేమీ నిజం కాదని చెప్పి అందరి నోళ్లు మూయించాడు. ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడి పేరొందిన క్లార్క్ గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడాడు. అతడ సారథ్యంలో ఆస్ట్రేలియా 2015లో వరల్డ్ కప్ గెలుపొందింది. అదే ఏడాది యాషెస్ సిరీస్ అనంతరం ఆటకు వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం క్లార్క్ కామెంటేటర్‌గా కొనసాగుతున్నాడు.

# క్రికెట్ వదిలేసి ఎంబీఏ చదవాలనుకున్నా..
## ఆ చీకటి రోజుల్ని ఎలా దాటానంటే..?





ప్రపంచ క్రికెట్‌లో భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఓ మేటి బౌలర్. ఈ స్పిన్ మాంత్రికుడు ఈ మధ్యే టెస్టు ఐదొందల వికెట్లతో చరిత్ర సృష్టించాడు. వందో టెస్టు ఆడిన 14వ భారత క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. గత కొంతకాలంగా టీమిండియా స్టార్ స్పిన్నర్‌గా వెలుగొందుతున్న అశ్విన్ తాజాగా తన కెరీర్‌లో కొన్ని షాకింగ్ విషయాలు వెల్లడించాడు. అందరిలానే తన జీవితంలోనూ చీకటి రోజులు ఉన్నాయని యష్ తెలిపాడు. మానసిక ఆరోగ్యం బాగాలేక నానా ఇబ్బందులు పడ్డానని, ఓ దశలో క్రికెట్ వదిలేద్దానుకున్నానని అశ్విన్ అన్నాడు. 'క్రికెటర్‌గా ఎదుగుతున్న క్రమంలో నేను గడ్డు రోజుల్ని చవిచూశా. 2017లో మానసికంగా ఎంతో ఇబ్బందిపడ్డాను. ఆ సమయంలో గదిలోకి వెళ్లి గడియ పెట్టుకొని ఒంటరిగా ఏడ్చేవాడిని. ఒకానొక దశలో క్రికెట్ వదిలేసి ఎంబీఏ చదవాలనుకున్నా. అయితే.. మానసిక ఆరోగ్య నిపుణులను కలిసి ఎలాగోలా బయటపడ్డాను. అక్కడితో నా జీవితం మారిపోయింది' అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. వందో టెస్టు క్యాప్ అందుకున్న అశ్విన్‌తొమ్మిదో బౌలర్‌గా.

